క్లుప్తంగా

పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ వినతి



ఎంపీడీఓ సరితకు వినతి పత్రం అందిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

కందుకూరు: మధ్యాహ్న భోజన కార్మికులు పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీఓ సరితకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ మాట్లాడుతూ ఐదు నెలలుగా మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి నెల 5వ తేదీ లోపు చెల్లిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. పాఠశాలలు ప్రారంభించే లోపు బిల్లులు చెల్లించకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత



అక్రమ నిర్మాణాలను కూల్చివేయిస్తున్న అధికారులు

పహాడీషరీఫ్: ప్రభుత్వ భూమిలో అక్రమంగా వెలసిన నిర్మాణాలను బాలాపూర్ మండల రెవెన్యూ అధికారులు గురువారం కూల్చివేశారు. వివరాలు ఇలా ఉన్నాయి..జల్‌పల్లి గ్రామంలోని పెద్ద చెరువు కట్ట కింద సర్వే నెంబర్ 225లో గత ప్రభుత్వ హయాంలో ఆ స్థలాన్ని కుల సంఘాల భవన నిర్మాణాలకు కేటాయించారు. కాని కొందరు తమ స్థలం అంటూ ఇటీవల రెండు బేస్‌మెంట్‌లు, ఒక నిర్మాణం చేపట్టారు. విషయం తెలుసుకున్న బాలాపూర్ ఆర్‌ఐ జమీల్, జల్‌పల్లి మున్సిపాలిటీ సిబ్బంది పోలీస్ బందోబస్తుతో జేసీబీతో గురువారం కూల్చివేయించారు. ఈ స్థలంలో నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని అధికారులు హెచ్చరించారు.

ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

మొయినాబాద్ రూరల్: చేవెళ్లలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయమని, కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని ఎత్‌మార్‌పల్లి గ్రామ ఉపసర్పంచ్ మేకగూడం భిక్షపతి అన్నారు. ఆరునెలల క్రితం బీఆర్‌ఎస్‌లో చేరిన ఆయన గురువారం సొంతగూటికి చేరారు. చేవెళ్ల ఇన్‌చార్జి భీమ్‌భరత్, ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి, టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు షాబాద్ దర్శన్‌ల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కండువా కప్పుకున్నారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

షాద్‌నగర్ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి రవికుమార్

కొత్తూరు: మాదిగల పట్ల కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ ఈ నెల 4న హైదరాబాద్ పట్టణంలో ధర్నాను చేపట్టడానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చినట్లు షాద్‌నగర్ ఇన్‌చార్జి పెంటనోళ్ల రవికుమార్ తెలిపారు. ఇందులో భాగంగా ఆయన మండలంలో గురువారం పలువురు ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికలు, త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో కేవలం మాలలకు మాత్రమే అవకాశం ఇచ్చినట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మాదిగలకు జరిగిన అన్యాయంపై హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడానికి మందకృష్ణ సిద్ధమైనట్లు తెలిపారు. కాగా ధర్నాకు షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ నాయకులు, అనుబంధ సంఘాల సభ్యులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు చెన్నగళ్ల అశోక్, బుర్ర రాంచంద్రయ్య, ఆనంద్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

చేగూరు బస్సు పునరుద్ధరణ

నందిగామ: కరోనా నుంచి బంద్ అయిన షాద్‌నగర్–చేగూరు బస్సు ఎట్టకేలకు గురువారం పునఃరుద్ధరణ కావడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో బస్సును ప్రత్యేకంగా అలంకరించి, పూజలు చేసి కొంత మంది గ్రామస్తులు బస్సులో ప్రయాణించారు. అనంతరం స్థానికులు మాట్లాడుతూ.. తమ గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యామన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో బస్సు పునఃరుద్ధరణ జరిగిందని ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. షాద్‌నగర్ నుంచి నందిగామ, అంతిరెడ్డి గూడ, నర్సప్పగూడ, చేగూరు, బండోనిగూడ, బుగ్గోనిగూడ గ్రామాలకు రోజుకు మూడు ట్రిప్పులు రాకపోకలు కొనసాగిస్తుందన్నారు. మండల అధ్యక్షుడు జంగ నర్సింహాయాదవ్, ఎంపీటీసీ దేపల్లి కుమార్‌గౌడ్, బుగ్గ నర్సింహా పాల్గొన్నారు.

కాసానిని గెలిపించండి

- జయేందర్‌ముదిరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాలకు సముచిత న్యాయం
- గూడూరు, కటికపల్లి, అన్నోజిగూడ, అల్మాస్‌గూడలో ఇంటింటి ప్రచారం



కందుకూరు: గూడూరులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కందుకూరు: చేవెళ్ల బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల అధ్యక్షుడు మన్నే జయేందర్‌ముదిరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్ సురేందర్‌రెడ్డి, గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, కాకి దశరథ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని గూడూరు, కటికపల్లి, అన్నోజిగూడ గ్రామాల్లో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ సాధ్యం కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. బీఆర్‌ఎస్ నమ్మించి వంచించిన రంజిత్‌రెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డిలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాకి రాములు, మాజీ సర్పంచులు శ్రీలతశ్రీహరి, కాకి ఇందిరదశరథ, నరేందర్‌గౌడ్, గణేశ్, డైరెక్టర్ పొట్టి ఆనంద్, బాబయ్య, ప్రకాశ్‌రెడ్డి, పారిజాతం, కొండల్‌రెడ్డి, సంజీవరెడ్డి, దర్శన్‌రెడ్డి, రామకృష్ణ, హనుమంత్‌రెడ్డి, కృష్ణ, జి.సామయ్య, పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో...

బడంగ్‌పేట్: కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు మద్దతుగా బడంగ్‌పేట కార్పొరేషన్ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అల్మాస్‌గూడలోని 24, 26 డివిజన్లలో ఇంటింటి ప్రచారం చేశారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి బలపరిచిన జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని రాంరెడ్డి ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో ప్రజలనుంచి విశేషస్పందన వస్తుందన్నారు.



బడంగ్‌పేట్: అల్మాస్‌గూడలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ఓటర్లను మోసం చేసిందని విమర్శించారు. బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాలకు సముచిత న్యాయం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రామిడి రాంరెడ్డి, సంరెడ్డి శేఖర్‌రెడ్డి, ముత్యాల కృష్ణ, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లింల అభ్యున్నతికి బీజేపీ కృషి

కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి కొండా సంగీతా రెడ్డి



షాహిన్‌నగర్‌లో ముస్లిం మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న సంగీతారెడ్డి

పహాడీషరీఫ్: చేవెళ్ల నియోజకవర్గంలోని వెనుకబడిన ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి బీజేపీ కృషి చేస్తుందని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి కొండా సంగీతా రెడ్డి అన్నారు. మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీలోని షాహిన్‌నగర్‌లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. కమలం గుర్తుకు ఓటు వేసి బీజేపీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో మైనార్టీల అభివృద్ధి కోసం బీజేపీ ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అన్ని వర్గాలు, మతాల ప్రజలను సమానంగా ఆదరిస్తున్నారన్నారు. ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన, ముద్రరుణాలు వంటి పథకాలలో అధిక సంఖ్యలో లబ్ధిదారులుగా ముస్లింలు ఉన్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. కొన్ని పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం బీజేపీని ముస్లిం వర్గాలకు దూరం చేసే కుట్ర చేస్తున్నాయని, అలాంటి కుట్రలను మైనార్టీ సోదరులు నమ్మొద్దని పిలుపునిచ్చారు. చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని వెనుకబడిన ముస్లింల సమస్యలన్నింటిని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీగా గెలిచిన మరుసటిరోజునుంచే పరిష్కరించేవిధంగా కృషి చేస్తారని ఆమె భరోసా ఇచ్చారు.

మీర్‌పేటలో..

మీర్‌పేట: రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తోందని బీజేపీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి కొండా సంగీతారెడ్డి పేర్కొన్నారు. గురువారం మీర్‌పేటలో జరిగిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విశ్వేశ్వర్‌రెడ్డి పేరుతో కొందరు నాయకులు డమ్మీ నామినేషన్ వేశారని దీన్ని ప్రజలంతా గ్రహించాలన్నారు. విశ్వేశ్వర్‌రెడ్డి మచ్చలేని నాయకుడని, చేవెళ్ల పార్లమెంటు అభివృద్ధికి ప్రజలంతా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి ప్రధాని మోదీకి బహుమతిగా ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలన్ శంకర్‌రెడ్డి, మీర్‌పేట అధ్యక్షుడు పెండ్యాల నర్సింహా, ప్రధాన కార్యదర్శులు గాజుల మధు, సోమేశ్వర్, ఫ్లోర్‌లీడర్ కీసర గోవర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్లు, బూత్ అధ్యక్షుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

షాద్‌నగర్‌రూరల్: ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకొని సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి బండారి రమేశ్ అన్నారు. బండారి రాజయ్య–లక్ష్మమ్మ సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం అంబలి కేంద్రం, చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బండారి రమేశ్ ప్రారంభించారు. కార్యక్రమంలో గంధె సురేశ్, రవీందర్‌రెడ్డి, మదన్ మోహన్‌రెడ్డి, ఉప్పల వెంకటేశ్, కక్కునూరి వెంకటేశ్‌గుప్తా, సుధాకర్, మల్లిఖార్జునప్ప, సత్యనారాయణసింగ్, బండారి భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడిద్దాం.. దేశాన్ని రక్షిద్దాం

రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు

షాద్‌నగర్‌రూరల్: లోక్‌సభ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించి దేశాన్ని రక్షించుకుందామని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో విశ్రాంత ఉపాధ్యాయుడు జనార్దన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ.. బీజేపీ పదేళ్ల పాలనలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని హత్యలు చేయించడం, జైలులో పెట్టడం, ఈడీ, సీబీఐతో బెదిరించి లొంగదీసుకోవడం వంటి దుశ్చర్యలకు పాల్పడిందని ఆరోపించారు. మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని చెపుతున్న బీజేపీని ఓడించి రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులైన ఆదానీ, అంబానీలకు అప్పజెప్పి పేదలపై నిత్యావసర వస్తువుల ధరల భారాన్ని మోపుతున్నారని ఆరోపించారు. మోదీ హటావో–దేశ్‌కీ బచావో అనే నినాదంతో ఇండియా కూటమి అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు బుద్దులజంగయ్య, రాజు, బాదేపల్లి సిద్దార్థ, ఖలీల్, కోనదేవయ్య, అర్జునప్ప, అమర్‌నాథ్, రమణ, వెంకటయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి

మొయినాబాద్: మాజీ సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎలుకగూడ, కుత్బుద్దీన్‌గూడ, మోత్కుపల్లి గ్రామాల్లో గురువారం బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ హయాంలో రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఐదు నెలలు అవుతున్నా ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేదని మండిపడ్డారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలిస్తేనే ఢిల్లీలో తెలంగాణ వాణిని వినిపించవచ్చన్నారు. చేవెళ్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షుడు జయవంత్, ప్రధాన కార్యదర్శి నర్సింహ్మాగౌడ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్లు రావుఫ్, వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాణిక్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు శ్రీహరియాదవ్, కుమార్, నాయకులు గణేశ్ రెడ్డి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌పై ప్రత్యేక అభిమానం

చేవెళ్ల: బీఆర్‌ఎస్ పట్ల ప్రజలకు ప్రత్యేక అభిమానం ఉందని, కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మడం లేదని చేవెళ్ల మాజీ ఎంపీపీ ఎం.బాల్‌రాజ్, మండల అధ్యక్షుడు ప్రభాకర్‌లు అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీపై ప్రజలు విశ్వాసం కోల్పోయారన్నారు. చేవెళ్ల గడ్డపై కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకునేందుకు అందరం కలిసి కృషి చేయాలన్నారు. బీసీ నాయకుడిని గెలిపించి బీసీల సత్తాను చాటుకోవాలని తెలిపారు. పలు కాలనీల్లో పర్యటించిన నాయకులు కాసాని జ్ఞానేశ్వర్‌ను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, చింటు, శేరి శివారెడ్డి, నర్సింలు, వెంకటేశ్, కృష్ణ, రాజు, మానిక్యరెడ్డి, నరేందర్, దండు సత్తి, రాములు, ఎల్లయ్య, రాంప్రసాద్, వడ్ల శ్రీనివాస్, గణేశ్, తదితరులు ఉన్నారు.



మొయినాబాద్: ఎలుకగూడలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

షాబాద్: హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని షాబాద్ మండల కో–ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, నాయకుడు యాదిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని హైతాబాద్, రుద్రారం, తాళ్లపల్లి, సంకెపల్లిగూడ గ్రామాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. హైతాబాద్ మాజీ సర్పంచ్ దర్శన్, సంకెపల్లిగూడ మాజీ సర్పంచ్ కుమ్మరి దర్శన్, నాయకులు సంజీవరెడ్డి, తదితరులు ఉన్నారు.

కాసానిని గెలిపించాలి

మొయినాబాద్ రూరల్: బీఆర్‌ఎస్ పాలనతోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలతో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని, లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి గెలిపించాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొంపల్లి అనంతరెడ్డి అన్నారు. గురువారం చిన్నమంగళారం, వీరన్నపేట్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



లేమూరులో ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు



సిరిగిరిపురం గ్రామంలో రంజిత్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నిరుపేదల సంక్షేమమే లక్ష్యం

జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

కందుకూరు: నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాణాప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని లేమూరులో ఢిల్లీ శ్రీధర్‌ముదిరాజ్, జంగిలి వీరేశ్, మూల హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ అంటే స్వేచ్ఛ, సమైక్యత, అన్ని వర్గాలకు సమప్రాధాన్యత ఇచ్చే పార్టీ అని కొనియాడారు. కాంగ్రెస్ చేవెళ్ల అభ్యర్థి రంజిత్‌రెడ్డి విజయానికి అందరూ కలిసిరావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌లో కష్టపడి పనిచేసే వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గూడూరు కొండారెడ్డి, కృష్ణరాంభూపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వి.ఈశ్వర్‌గౌడ్, సీనియర్ నాయకుడు కె.సదానంద్‌గౌడ్, ఎండీ అఖిల్ అహ్మద్, మంచాల భాస్కర్, లోకేందర్‌రెడ్డి, సురసాని వీరారెడ్డి, ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి, మూల ఇంద్రారెడ్డి, గూడూరు మధుకర్‌రెడ్డి, ఎండీ రహీమ్, కె విష్ణువర్ధన్‌రెడ్డి, ఎ సుధాకర్‌రెడ్డి, జి.దర్శన్, జి.దేవేందర్, జి.రవి, నర్సింహబూ, భిక్షపతి, దశరథ, కృష్ణ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజా పాలన సాధ్యం

మహేశ్వరం: కాంగ్రెస్‌తోనే ప్రజా పాలన సాధ్యమవుతుందని సీనియర్ నాయకులు ఇంద్రకంటి నర్సింహా గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని సిరిగిరిపురం గ్రామంలో కాంగ్రెస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. పేదల కోసం నిరంతరం తపించే నేత గడ్డం రంజిత్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్‌కు ఓట్లు వేస్తే వృథా అవుతుందన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్ రెండు పార్టీలు ఒక్కటే అన్నారు. చేవెళ్లలో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. అనంతరం మండల పరిధిలోని మహేశ్వరం, పెండ్యాల, కోళ్లపడకల్, ఆకన్‌పల్లి, పోరండ్ల, నాగారం, నందుపల్లి, గొల్లూరు, అమీర్‌పేట్ పలు గ్రామాల్లో కాంగ్రెస్ నేతలు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇంద్రకంటి వెంకటేశ్ గౌడ్, సోమేశ్, నర్సింహా పలువురు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధిని విస్మరించిన బీఆర్‌ఎస్

ఇంటింటి ప్రచారంలో బీజేపీ నాయకులు

షాద్‌నగర్‌రూరల్: దేశంలో సుపరిపాలన అందించడం బీజేపీతోనే సాధ్యమని జిల్లా అధికార ప్రతినిధి వెంకటేశ్‌గుప్తా అన్నారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చౌలపల్లి, కిషన్‌నగర్ గ్రామాల్లో బీజేపీ అభ్యర్థి డీకే.అరుణకు మద్దతుగా నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లు ప్రజలకు చేసిందేమీలేదని, ఆ పార్టీలకు ఓటు వేసినా లాభం లేదన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని విస్మరించిందని ఆరోపించారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. కేంద్రంలో మళ్లీ వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని, పాలమూరు నుంచి అభ్యర్థి డీకే.అరుణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మల్లేశ్, లింగం, వెంకట్‌రెడ్డి, పవన్‌కుమార్, నర్సింలు, గోవర్ధన్‌రెడ్డి, ఆంజనేయులు, నర్సింలు, నర్సింలు, గోవింద్, శ్రీనివాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

కేశంపేట: బీజేపీ నుంచి మహబూబ్‌నగర్ ఎంపీగా పోటీ చేస్తున్న డీకే అరుణను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ వైస్ ఎంపీపీ నర్సింహాయాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో బీజేపీ కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి డీకే అరుణమ్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గెల్వారెడ్డి, శేఖర్, కృష్ణ, పాండు, రాజు, శివ, మహేశ్, అమ్రేశ్ తదితరులు పాల్గొన్నారు.

నందిగామ: మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణను అత్యధిక మెజార్టీతో గెలిపించి దేశాభివృద్ధికి పాటుపడాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన నందిగామతో పాటు మేకగూడ, రంగాపూర్, అప్పారెడ్డిగూడ, ఈదులపల్లి, మామిడిపల్లి, చేగూరు, నర్సప్పగూడ తదితర గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ అభ్యర్థి డీకే అరుణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బంటారం లక్ష్మణ్‌గౌడ్, కాట్న సురేందర్, ఎం కిర్యాల నర్సింహా, అరవింద్, అశోక్, లక్ష్మణ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు అరవింద్, తదితరులు

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు ఆకుల అరవింద్ దాదాపు 150 మంది అనుచరులతో కలిసి బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ భవన్‌కు తరలివెళ్లి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్, డివిజన్ మాజీ అధ్యక్షుడు ఇంటూరి అంకిరెడ్డి, సుశీలరెడ్డి, కొండల్‌రెడ్డి, రిషీ, లక్ష్మీనర్సింహ, సుధామా, సలీం, ఇస్మాయిల్, జహీర్, నగేష్‌గౌడ్, యశ్వంత్‌రెడ్డి, రాజేష్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

ఏకకాలంలో రెండులక్షల రుణమాఫీ

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలోనే ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పరిధిలోని కిషన్‌నగర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కట్టా వెంకటేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిలు కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. ఆగస్టు 15లోపు రైతుకు ఒకేసారి రెండు లక్షల రుణాలను మాఫీ చేస్తుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలు ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, మల్లారెడ్డి, రాజ్‌కుమార్, శ్రీశైలం, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

కొత్తూరు: అన్ని రంగాల్లో వెనకబడిన పాలమూరు జిల్లా అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పలువురు నాయకులతో కలిసి తమ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా గురువారం మండలంలోని గూడూరు, మల్లాపూర్, మక్తగూడతో పాటు పలు గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డికి పాలమూరు సెగ్మెంట్‌పై పూర్తిస్థాయి పరిజ్ఞానం ఉందన్నారు. ఆయనను గెలిపిస్తే జిల్లా సమస్యలను కేంద్రంలో వినిపించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాడని వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, కేశంపేట జెడ్పీటీసీ విశాల, మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, నాయకులు దయానంద్‌గుప్తా, రాందాస్ నాయక్, రఘు, సత్తయ్య, శ్రీను, వడ్డె శేఖర్, వస్పుల మహేందర్, సుదర్శన్‌గౌడ్, పాశం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



కొత్తూరు: ప్రచారంలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

కాంగ్రెస్‌తోనే సబ్బండ వర్గాలకు న్యాయం

కేశంపేట: దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని లోక్‌సభ ఎన్నికల ఇన్‌చార్జి, ఫరూఖ్‌నగర్ జెడ్పీటీసీ వెంకట్రామిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ, భైర్ఖాన్‌పల్లి, బోధునంపల్లి, లింగంధన గ్రామాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న చల్లా వంశీచందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. పాపిరెడ్డిగూడ గ్రామంలో వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు ఇబ్రహీం, అబ్బి సుందరయ్య, శివయ్య, నర్సింలు, లక్ష్మయ్య, శేఖర్, శ్రీను, యాదయ్య, రామస్వామి పాల్గొన్నారు.